వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 06 నవంబర్ 2022

లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీని ప్రగతి పథంలో నడిస్తా

- మార్కెట్ ఛైర్మెన్ విశ్వనాథరెడ్డి

రామాపురం, నవంబర్ 5ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీని ప్రగతి పథంలో నడిపిస్తానని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మార్కెట్ ఛైర్మెన్ కర్ణపు విశ్వనాథరెడ్డి పేర్కొన్నారు. శనివారం తన ప్రమాణ స్వీకారానికి వచ్చిన ఇన్‌ఛార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో లక్కిరెడ్డిపల్లె మార్కెట్ యార్డును ప్రత్యేక నిధులు మంజూరు చేయించి అక్కడ అన్ని రకాల సమస్యలు పరిష్కరించి రైతులకు అవసరమైన గోదాములు నిర్మించి మార్కెటింగ్ చేయించడం జరుగుతుందన్నారు. ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, రాజకీయ నాయకులకు, ప్రజాపాలకులకు, వైసిపి కార్యకర్తలకు, అధికారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

రుణ యాప్‌ల మాయలోపడి మోసపోవద్దు

సీనియర్ సివిల్‌జడ్జి సరస్వతి

రాజంపేట అర్బన్, నవంబరు 5 ప్రభాతవార్త

ఫోన్ చేసి రుణాలు ఇస్తామని చెబితే వారి మాటలు నమ్మి రుణాలు తీసుకోవద్దని రుణ యాప్‌లు తీవ్ర సమస్యలు సృష్టిస్తాయని రాజంపేట సీనియర్ సివిల్ జడ్జి సరస్వతి పేర్కొన్నారు. శనివారం మండలంలోని హస్తవరం రెడ్డివారిపల్లెలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి మాట్లాడుతూ రుణయాప్‌లను నమ్మి సొమ్ము అప్పుగా తీసుకొన్న ఎందరో జీవితాలు బలైపోయాయన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈనెల 12న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో కేసులు ఉన్నట్లయితే రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. కేసుల నుంచి బయట పడేందుకు రాజీమార్గాన్ని మించినదారి మరేది లేదన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సులో హస్తవరం సర్పంచ్ మహేంద్రారెడ్డి, రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటి డైరెక్టర్ హస్తవరం ఉమామహేశ్వరరెడ్డి, న్యాయవాది కత్తి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నమయ్య జిల్లాను ప్రగతి పథంలో నడిపిస్తాం

జిల్లా సమీక్ష సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

రాయచోటి, నవంబర్ 5ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లాను అందరి సహకారంతో ప్రగతి పథంలో నడిపిస్తామని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి చెప్పారు శనివారం అన్నమయ్య జిల్లా సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసనసభ వ్యవహారాల సమన్వయకర్త గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రభుత్వ విప్పు శ్రీనివాసులు ఎమ్మెల్యేలు ద్వారకనాథరెడ్డి రామచంద్రారెడ్డి ఏపీ ఐఐసీ ఛైర్మన్ శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ తమిమ్ అన్సారియా డి ఆర్వో సత్యనారాయణ ఆర్డీవో లు రంగస్వామి కోదండరామిరెడ్డి మురళి అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జగనన్న ఇళ్ల నిర్మాణాలపై ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గాలివీడు చిన్నమండెం మండలాలలొ జగనన్న కాలనీలకు భూమిని గుర్తించినట్లు తెలిపారు. అలాగే టిడ్కో ఇళ్లకు సంబంధించి ఆన్‌లైన్ 1000 ఇండ్లు చూపిస్తున్నాయని అయితే 240 గృహాలు మాత్రమే లబ్దిదారులకు కేటాయించినట్లు చెప్పారు. మిగిలిన అర్హులైన వారికి ఇళ్లను కేటాయించాలని టిడ్కో పనులను పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీలలో నేటి సౌకర్యం సరిగా లేదని జడ్పీ ఛైర్మన్ రెడ్డి సభా దృష్టికి తీసుకువచ్చారు. తాను స్వయంగా కొన్ని కాలనీలను సందర్శించి నేటి సౌకర్యం సరిగా లేదని లబ్దిదారులు తన దృష్టికి తీసుకువచ్చినట్లు చెప్పారు. కాలనీలలో మౌలిక వసతులను కల్పించాలని మంత్రిని కలెక్టర్ ను ఆయన కోరారు. గృహ నిర్మాణాలకు సంబంధించి కొన్ని బిల్లులు పెండింగ్లో ఉన్నాయని కోడూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు గృహ నిర్మాణ శాఖ అధికారుల దృష్టికి తెచ్చారు పీలేరు మదనపల్లి ఎమ్మెల్యేలు హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి సమన్వయ శాఖల సహకారం తీసుకోవాలని సూచించారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అక్కడ ఉన్న సమస్యలను ఎమ్మెల్యేలకు తెలియజేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి గృహ నిర్మాణ శాఖ అధికారులను కోరారు ఇప్పటివరకు ప్రారంభం కానీ ఇండ్లను డిసెంబర్ తర్వాత కొత్త ఇళ్లుమంజూరు కావు ప్రస్తుతం మంజూరైన ఇండ్లన్నీ ప్రారంభిస్తే అవకాశం ఉంది అని ఇంచార్జ్ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. జిల్లాకు మంజూరైన ఇండ్లన్నీ వెంటనే ప్రారంభించాలని కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సమావేశంలో నాడు నేడు పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యేలు అధికారులను కోరారు నియోజకవర్గాలలో గతంలో తెలిపిన విధంగా కాకుండా అదనపు తరగతి గదులు తగ్గించడంపై పీలేరు తంబళ్లపల్లి మదనపల్లి ఎమ్మెల్యేలు అధికారులను ప్రశ్నించారు. పాఠశాలల మ్యాపింగ్ ఆధారంగా దీన్ని చేసినట్లు విద్యాశాఖ అధికారులు సమాధానం ఇచ్చారు కొందరికి అమ్మ ఒడి సొమ్ము అందడం లేదని కోడూరు ఎమ్మెల్యే అడిగారు పీలేరు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని పిహెచ్సి ఆసుపత్రిలో వైద్య అధికారులు వైద్య సిబ్బంది ఖాళీగా ఉన్నట్లు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు మంత్రి మరియు కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో భర్తీ చేస్తామని తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు సక్రమంగా అందడం లేదని వైద్యాధికారులు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పీలేరు ఎమ్మెల్యే కోరారు డిసెంబర్ నాటికి రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అధికారులను కోరారు వైద్య విధాన పరిషత్ దృష్టిసారించి పిడి యార్టిక్ డాక్టర్ల ఖాళీలపై సమాచారం ఇవ్వాలని జెడ్పీ ఛైర్మన్ కోడూరు ఎమ్మెల్యే అధికారులను కోరారు. రాష్ట్రంలో 12,000 వేల మంది వైద్యుల నియామకం కేవలం ఈ ప్రభుత్వ పుణ్యమే అని మంత్రి చెప్పారు. కోడూరు నియోజకవర్గానికి మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరైనట్లు అధికారులు తెలిపారు పెండింగ్ లో ఉన్న మున్సిపల్ కార్మికుల జీతాలను త్వరగా మంజూరు చేయాలని కలెక్టర్ను కోరారు. జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకొని రాత్రి సమయంలో డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని చూడాలని జడ్పీ ఛైర్మన్ అమర్నాథ్ రెడ్డి కోరారు. సమావేశంలో జిల్లాలోని 30 మండలాలలోనే 463 రెవెన్యూ గ్రామాలలో వ్యవసాయ ప్రణాళిక పంట ఉత్పత్తి పంట కొనుగోలు మద్దతు ధర పకృతి వైపరీత్యాలు వాతావరణ మార్పులు పంట నష్టం జరిగినప్పుడు ఇన్పుట్ సబ్సిడీ పంటల బీమా ద్వారా రైతులకు ప్రయోజనం ఉంటుందని సభ్యుల అభిప్రాయపడ్డారు రైతుల ప్రయోజనం సంక్షేమం కొరకు ఈక్రాప్ బుకింగ్ నమోదు చేయడం జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు జిల్లాలో 3,57,400 లక్షల ఎకరాల సాగు ఉండగా 2, 67, 911 లక్షల ఎకరాలలో రైతుల పంట సాగు చేశారని వ్యవసాయ అధికారులు తెలిపారు సమావేశంలో ప్రాధాన్యత భవనాల నిర్మాణం జాప్యం చేయరాదని అధికారులను మంత్రి ఆదేశించారు. అలాగే బల్క్ మిల్క్ సెంటర్లను ప్రాధాన్యమిచ్చి పూర్తి చేయాలని అధికారులను రాయచోటి ఎమ్మెల్యే కోరారు. గ్రామీణ నీటి సరఫరా అంశంలో బిల్లులు పెండింగ్లో ఉన్నాయని కోడూరు ఎమ్మెల్యే తెలిపారు త్వరలో బిల్లులు అందజేస్తామని కలెక్టర్ ఎమ్మెల్యేకి హామీ ఇచ్చారు. ఈనెల ఆఖరు నాటికి వ్యవసాయ సంబంధిత విద్యుత్ పెండింగ్ దరఖాస్తులు అన్నింటిని పూర్తి చేస్తామని విద్యుత్ అధికారులు మంత్రికి వివరించారు లైన్మెన్ పోస్టులు భర్తీ చేయాలని కోడూరు ఎమ్మెల్యే అధికారులకు కోరారు. భారీ వర్షాలకు దెబ్బతిన్న ఆర్ అండ్ బి రోడ్లను త్వరలో మరమ్మతులు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జాతీయ రహదారుల అంశం ఏవైనా సమస్యలు ఉంటే ప్రాజెక్టు డైరెక్టర్ కు పంపాలని అధికారులకు మంత్రి సూచించారు. కొత్తగా ఏర్పాటు అయిన అన్నమయ్య జిల్లా అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధికి కలెక్టర్ జేసీలు బాగా సహకరిస్తున్నారని మంత్రి కితాబ్ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమంలో దేశానికే ఆదర్శం జగనన్న పాలన

- చంద్రబాబు కాలంలో కరువు విలయ తాండవం - మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కాకాని, ప్రమాణ స్వీకారం చేస్తున్న పాలకమండలి సభ్యులు,

రామాపురం, నవంబర్ 5ప్రభాతవార్త:

దేశానికే రైతు సంక్షేమంలో జగనన్న పాలన ఆదర్శంగా నిలిచిందని అన్నమయ్య జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి అన్నారు. స్థానిక వైఎస్సార్ సిపి పార్టీ కార్యాలయంలో శనివారం లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్ణపు విశ్వనాథరెడ్డి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథులుగా హాజరై ముందుగా ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మార్కెట్ కమిటీ ఛైర్మెన్ విశ్వనాథరెడ్డిని వైస్ ఛైర్మెన్‌ను పాలక మండల సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సంక్షేమ ఫలాలు అందించడంలో పంటల బీమా 100 శాతం ప్రభుత్వమే భరిస్తూ ప్రీమియం చెల్లించడంలో అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. నామినేషన్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహిళలు 50 శాతం పదవులు ఇవ్వడంలో దేశ చరిత్రలోనే జగన్‌కే దక్కిందన్నారు. గతంలో రైతుల ఎరువులకు విత్తనాల కోసం మండల కేంద్రాలలో పడిగాపులు కాసిన రోజులు చూశామని, నేడు గ్రామాలలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు నేరుగా ఎరువులు, విత్తనాలు అందజేయడం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఎల్లో మీడియాకు కనిపించడం లేదన్నారు. చంద్రబాబు పాలనలో కరువ విలయతాండం చేసిందన్నారు. ప్రస్తుత పాలనలో విస్తారంగా వర్షాలు కురిసి అన్ని జలాశయాలు నిండుగా కలకలలాడుతున్నాయన్నారు. బాబు హయాంలో రైతు రథం పథకంలో చాలా అక్రమాలు జరిగాయన్నారు. రైతు రుణమాఫీ భే షరతుగా మాఫీ చేస్తామని చెప్పి చంద్రబాబురైతులను దగా చేశారని విమర్శించారు. సిఎం జగన్ రైతులకు చెప్పిన దానికన్నా 13500 కోట్లు అందిస్తున్నారన్నారు. టిడిపికి రాళ్లు వేయడం వేయించుకోవడం అలవాటేనన్నారు. నిత్యం కరువు కాటకాలతో అల్లాడుతున్న రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డి పదవిలోకి వచ్చినప్పటి నుండి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేశారని ఆయన కొనియాడారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడానికి మిథున్‌రెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. రాయచోటిని జిల్లా కేంద్రం చేయడానికి మిథున్‌రెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి ఎనలేని కృషి చేశారన్నారు. జిల్లా పరిషత్ ఛైర్మెన్ అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ తండ్రి ఆశయాలకు అనుగుణంగా నాటి దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి రైతు సంక్షేమం కోసం ఉచిత విద్యుత్ అమలుపరిచి చరిత్రలో నిలిచారన్నారు. ఆయన అడుగుజాడల్లోనే నేడు జగన్‌మోహన్‌రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్దకే పాలన సాగిస్తున్నారన్నారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రైతుల కోసం నియోజకవర్గంలో సాగునీరు, తాగునీరు అందించని రోజున రాజకీయాల నుండి శాశ్వతంగా తప్పుకుంటానని సభాముఖంగా ఆయన భావుద్వేయకంగా అన్నారు. నిత్యం కరువు తాండవిస్తున్న నియోజకవర్గంలో రైతులకు సాగునీరు, తాగునీరు అందించాలనే సంకల్పంతో నిరంతరం పని చేస్తున్నామన్నారు. గడప గడపకు ప్రభుత్వంలో భాగంగా ఇంటింటికి వెళ్లినప్పుడు వారు లబ్ది పొందిన వివరాలు తెలియజేస్తున్నప్పుడు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ కొరముట్ల, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకానాథ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి, గాలివీడు ఎంపిపి సుదర్శన్‌రెడ్డి తదితరులు ప్రసంగించారు. మార్కెట్ ఛైర్మెన్ విశ్వనాథ్‌రెడ్డి, పాలక మండలి సభ్యులు లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మెన్ కర్ణపు విశ్వనాథరెడ్డిని వ్యవసాయ శాఖ ఏడి ప్రమాణ స్వీకారంచేయించారు. ఆయనతో పాటు వైస్ ఛైర్మెన్ షాజహాన్, పాలక మండలి సభ్యులుచే ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఛైర్మెన్‌తో సహా పాలకమండలి సభ్యులను పలువురు దుశ్శాలువతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చిదంబరెడ్డి, డిసిఎంఎస్ ఛైర్మెన్ దండు గోపి వీరాంజనేయ ప్రసాద్, మాజీ ఎంపిపి ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపిపి రవిశంకర్‌రెడ్డి, రాష్ట్ర వడ్డెర సంఘం డైరెక్టర్ ఆంజనేయులు, సింగిల్ విండో అధ్యక్షుడు పెద్దిరెడ్డి సూర వెంకటసుబ్బారెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్ ఫయాజుల రెహ్మాన్ హబీబుల్లాఖాన్, బేపారి మహమ్మద్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ నాగభూషణ్‌రెడ్డి, మాజీ ఛైర్మెన్ నాగభూషణ్‌రెడ్డి, ఆదిరెడ్డి, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మండల బిసి నాయకులు పల్లపు రమేష్, ఎపిఎండిసి డైరెక్టర్ శ్రీనివాసులురెడ్డి తదితరులు

బ్రహ్మంగారి విగ్రహ శిలామూర్తికి క్షీరాభిషేకం

బ్రహ్మంగారి మఠం, నవంబరు 05 ప్రభాతవార్త :

జగద్గురు శ్రీ మద్వీరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి 414వ జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం ఉదయం నుండి అవాహిత పూజలు, సర్వదేవత హోమములతో పాటు చతుర్ధ శోత్తర చతుస్థహ 414 కలశ పూజ వాహన జయంతి ఉత్సవాలు మఠం పార్కు నందు ప్రతిష్ఠించిన శ్రీ బ్రహ్మంగారి శిలా విగ్రహమూర్తికి క్షీరాభిషేకం కొరకు 414 మంది భక్తులు 414 కలిశాలను చేతబూని మఠం మాడ వీధుల గుండా మంగళ వాయిద్యాలతో అర్చకుల వేద మంత్రోచ్చరణల మధ్య భక్తి శ్రద్ధలతో సాగిన ఊరేగింపులో స్థానికులు, భక్తులను ఆకట్టుకుంది. ఉత్సవాలు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ ఆధ్వర్యంలో మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి పర్యవేక్షణలో పూర్వపు మఠాధిపతి శ్రీ వీరబోగ వసంత వేంకటేశ్వర స్వామి కుమారులైన వెంకటాద్రి స్వామి, వీరభద్రయ్య స్వామి, వీరంభట్లయ్య స్వామి, దత్తాత్రేయ స్వామి దంపతులతో పాటు రెండవ భార్య కుమారులు కూడా కలశోత్సవ ఊరేగింపులో పాల్గొనడం జరిగినది. బ్రహ్మంగారి, గోవిందమాంబ కళ్యాణమునకు ప్రభుత్వం తరుపున మహానంది కార్య నిర్వహణాధికారి చంద్రశేఖర్ రెడ్డి దంపతుల చేత పట్టు వస్త్రాలు సమర్పించారు. స్వామివారి కళ్యాణోత్సవంలో భక్తులు, స్థానికుల అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. సాయంత్రం కడప వారితో చిన్నారుల చేత కూచిపూడి నాట్యం ప్రదర్శించడంతో భక్తులు పరవశించిపోయారు.

సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే

డా॥ రాంప్రసాద్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా॥ సుధ.

బద్వేలు అర్బన్, నవంబరు 05 ప్రభాతవార్త :

పట్టణంలోని సీమాంక్ ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం ఎమ్మెల్యే డా॥ సుధ పలువురు స్థానిక నాయకులతో కలిసి తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని, ప్రభుత్వం అర్హులైన ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలనే లక్ష్యంతో ఆరోగ్యశ్రీతో పాటు అనేక రకాల పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు. రోగుల పట్ల ప్రత్యేక చొరవతో మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో ఉన్న రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై హాస్పిటల్ సూపరింటెండెంట్ డా॥ రాంప్రసాద్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న డయాలసిస్ సెంటర్ మరియు పూర్తయిన 50 పడకల బిల్డింగ్‌ను పరిశీలించారు. రెండు వారాల లోపు 50 పడకల ఆసుపత్రిని ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని, అలాగే డయాలసిస్ సెంటర్ కూడా 2 నెలల వ్యవధిలో పూర్తవుతుందని, బద్వేలు ప్రాంత ప్రజలకు సీమాంక్ ఆసుపత్రిలో అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు అందుతాయని వారు తెలిపారు. అనంతరం ఆసుపత్రిలో వసతులు, బ్లడ్ స్టోరేజీ, ల్యాబొరేటరీస్, జనరల్ ల్యాబ్, ఎక్స్-రే, వార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, చెన్నుపల్లె సుబ్బారెడ్డి, పుత్తా శ్రీరాములుతో పాటు పలువురు నాయకులు, డాక్టర్లు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుపై రాళ్ల దాడి అమానుషం : రమేష్ కుమార్ రెడ్డి

రాయచోటి, నవంబర్ 5 ప్రభాతవార్త :

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పై వైసీపీ గూండాలు నందిగామ రోడ్ షోలో రాళ్ల దాడి చేయడం అమానుషమని తాటాకు చప్పులకు భయపడే ప్రసక్తే లేదని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. రాయచోటి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన చంద్రబాబు నాయుడు పై రాళ్లదాడి చేయడం దారుణమన్నారు. వైసిపి ప్రభుత్వం అవినీతి అక్రమాలు భూ కబ్జాలు చేస్తూ రాష్ట్రాన్ని అధోగతి పలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇసుక, మట్టి మద్యమం, ద్వారా వచ్చే ఆదాయంతో జగన్మోహన్ రెడ్డి పాలన సాగుతుందన్నారు. భద్రతా చర్యల విషయంలో పోలీసుల అలసత్వాన్ని తీవ్రంగా ఆక్షేపించారు. జగన్ను నమ్ముకుంటే భావితరాల పిల్లలకు భవిష్యత్తు ఉండదన్నారు. మా పరిపాలనలో ఈ విధంగా అనుకుంటే జగన్ పాదయాత్ర 3 అంగుళాలు కూడా ముందుకు సాగేది కాదన్నారు. చంద్రబాబు నాయుడు క్రమశిక్షణతో పట్టుదలతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో తీసుకెళ్లడానికి ముఖ్యమైన సంస్కరణలు తీసుకురావడం జరిగిందన్నారు వైసిపి ప్రభుత్వం తెల్లదొరల పాలన మించిపోయిందన్నారు. ఈ సమావేశంలో ఖాదర్ బాషా, ఖాదర్ వలీ, అబూజర్, జావేద్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

నగర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

వార్త IV వ పేజీలో

ప్రభుత్వ పాఠశాలల్లో సంగీత శిక్షణా మందిరం

- సంగీత సాహిత్య సాధనతో మంచి వ్యక్తిత్వం, నైతిక విలువలు - విద్యార్థులకు సంగీతంపైన ఆసక్తి కల్పించే దిశగా చర్యలకు శ్రీకారం

- రాష్ట్రష ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కడప ఎడ్యుకేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:

సంగీత సాహిత్య సాధనతో విద్యార్థుల్లో మంచి వ్యక్తిత్వం, నైతిక విలువలను పెంపొందించవచ్చని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా పేర్కొన్నారు. శనివారం కడప నగరంలోని చెమ్ముమియాపేట బాలికల ఉన్నత పాఠశాలలో సరికొత్త ఆలోచనతో అధునాతనంగా ఏర్పాటు చేసిన సంగీత నృత్యసాధన మందిరాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాసా, కడప నగర మేయర్ సురేష్‌బాబు, కడప నగరపాలక కమిషనర్ .ఇఎస్.ఎస్.ప్రవీణ్‌చంద్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంజాద్‌బాషా మాట్లాడుతూ కడప నగరపాలక సంస్థ జిల్లా విద్యాశాఖాధికారుల ప్రత్యేక శ్రద్ధతో చెమ్ముమియాపేట ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఒక సంగీత సాధన మందిరాన్ని ఏర్పాటు చేసి అందులో రూ.లక్షలకు పైగా ఖర్చును వెచ్చించి నూతన సంగీత, నృత్య, వాయిద్య పరికరాలను సమకూర్చడం జరిగిందన్నారు. మ్యూజిక్ క్లాసులు ప్రారంభించి విద్యార్థులు మంచి ఆనంద భరిత వాతవరణంలో విద్యను అభ్యసించడానికి అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్న కడప నగరపాలక కమిషనర్ ప్రత్యేక చొరవ ప్రశంసనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తూ ఎన్నో విద్యా సంస్కరణలు ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన దిశగా పనులు జరుగుతున్నాయన్నారు. జగనన్న విద్యా కానుక ద్వారా విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, బ్యాగు, బెల్టు, బుక్స్, నోటు పుస్తకాలు, వర్క్ బుక్స్, డిక్షనరీ తదితర వస్తువులను పాఠశాలల ప్రారంభం రోజున అందివ్వడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో దేవరాజు, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్‌రెడ్డి, విద్యాశాఖాధికారులు, స్థానిక నాయకులు, పాఠశాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ దాతృత్వం

కలికిరి, నవంబర్ 5 ప్రభాతవార్త:

మండలంలోని పల్లవోలు పంచాయితీలో స్తానిక సర్పంచ్ బీబీఆయేషా తన దాతృత్వం చూపారు. పంచాయితీలోని వాలంటీర్లు బయోమెట్రిక్ వేసేందుకు డివైజర్లు, స్కానర్లు లేక ఇబ్బందులు పడుతున్నామని సర్పంచ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించిన ఆమె తమ సొంత నిధులతో వాలంటీర్లుకు డివైజర్లు, స్కానర్లు కొనుగోలు చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి రెడ్డిప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మిట్స్ విద్యార్థులకు వర్క్‌షాప్

కురబలకోట, నవంబర్ 5 ప్రభాతవార్త:

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మదనపల్లె ఆర్టీసి డిపోలోని ఇంజనీరింగ్ సెక్షన్‌లో వర్క్‌షాపు నిర్వహిం చారు. ఈ వర్క్‌షాపులో బస్సు ల్లోని ఇంజన్ పనితీరును వివరించడం జరిగిందన్నారు. ఇంజన్ పార్ట్స్ పూర్తిగా విడదీసి అందులోని పార్టులు ఏ విదంగా పనిచేస్తాయో వివరించారు. దీంతో ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌పై పూర్తిగా అవ గాహన కల్పించడం జరిగింది. విద్యార్థులకు అవకాశం కల్పించిన మదనపల్లె ఆర్టీసి డిపో యాజమాన్యానికి కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొపెసర్ డాక్టర్ షణ్ముఖ, సుందరం, డాక్టర్ సరోజిత్ పొద్దార్, విద్యార్థులు పాల్గొన్నారు.

వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్‌అహ్మద్

బి.కొత్తకోట, నవంబర్ 5 ప్రభాతవార్త :

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడిగా బి.కొత్తకోట మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్‌అహ్మద్‌ను నియమిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ప్రకటించారు. శనివారం రాయచోటిలో జరిగిన సమావేశంలో బి.కొత్తకోట మాజీ ఎంపీపీ పాగొండ ఖలీల్‌అహ్మద్‌ను వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినట్లు ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి ప్రకటించి అందరికీ పరిచయం చేశారు. వైఎస్సార్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఖలీల్‌అహ్మద్‌ను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించడం పట్ల బి.కొత్తకోట మండలంలోని వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమితులైన ఖలీల్ అహ్మద్ విలేకర్లతో మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డికి, తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డికి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియ జేస్తున్నామని తెలిపారు. వైసీపీ పార్టీ అభివృద్ధికి మరింత బాధ్యతగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

మోదీ రాష్ట్ర పర్యటనను వ్యతిరేకించండి: సిపిఐ

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 5ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ పట్టణంలోని స్థానిక తిరుపతిరెడ్డి నగర్‌లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్‌లు ప్రధాన మోదీ పర్యటనను వ్యతిరేకించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని విభ జన చట్టంలోని హామీలు అమలు చేయడం విఫలం అవ్వడం, ప్రత్యేక హోదా ఇస్తామని, ముంతేడు మట్టి, చెంబెడు నీళ్లు తెచ్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని సుందరీకరణగా తీర్చిదిద్దుతామని కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప ఏ ఒక్క మాట కూడా నిలబెట్టుకోలేనప్పుడు ఆంధ్రప్రదేశ్‌ని విశాఖలో ఎలా పర్యటిస్తారని వారు ప్రశ్నించారు. నరేంద్ర మోదీ విశాఖ ఉక్కు, ఫ్యాక్టరీని అమ్మేందుకు దోబూజులాడుతూ కార్పొరేట్ల కోసం పర్యటన చేపట్టడం తప్ప ఈ రాష్ట్రానికి ఒరిగేదేమి లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి.రమణ, మండల సహాయ కార్యదర్శి ప్రసాద్, శాఖ కార్యదర్శులు బెల్లం బాషా, వెంకటేశ్ వర్లు, హసన్ వల్లి పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వంలోనే ప్రజలకు సంక్షేమ పథకాలు : సర్పంచ్ భాగమ్మ

పెద్దతిప్ప సముద్రం, నవంబర్ 6 ప్రభాతవార్త :

పీటీఎం మండలంలోని అంకిరెడ్డి పల్లి గ్రామపంచాయతీ లోని స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం రోజున ప్రజా ప్రతినిధులు గ్రామ వాలంటీర్లు. సచివాలయంలోని సిబ్బంది గ్రామంలోని ప్రజలతో ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై సర్పంచ్ భాగ్యమ్మ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఆమె మాట్లాడుతూ వైసిపి రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకించి సచివాలయాలు. వార్డు వాలంటీర్ల వ్యవస్థను స్థాపించి వాటి ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆమె అన్నారు. అభివృద్ధి పథకాల క్రమంలో మన ప్రియతమ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి నియోజకవర్గంలో ఇటీవలే గడపగడపకు అనే కార్యక్రమం తో ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని ప్రతి ఇంటికెళ్లి వైసిపి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల లబ్ధిదారుల కుటుంబాలకు ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు దూసుకెళ్తున్నారని సర్పంచ్ భాగ్యమ్మ అన్నారు. ప్రస్తుతం వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో జగనన్న తోడు. అమ్మ ఒడి. వైయస్సార్ ఆసరా. డ్వాక్రా గ్రూప్ మహిళలకు సున్నా వడ్డీ. నిరుపేదలకు జగనన్న హౌసింగ్ కాలనీలు ఇలా మరెన్నో అభివృద్ధి పథకాలు ఏర్పాటు చేశారని దీనితోపాటు రానున్న రోజుల్లో ప్రజల కోసం సంక్షేమ అభివృద్ధి పథకాలను అందిస్తున్నారని సర్పంచ్ భాగ్యమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో. ఎంపీటీసీ సయ్యద్ బాషా. వైసిపి నాయకులు నారాయణరెడ్డి. శివారెడ్డి. విశ్వనాథరెడ్డి. పంచాయతీ సిబ్బంది. వార్డు వాలంటీర్లు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్

గోవిందంపల్లెలో గడప గడపకు మన ప్రభుత్వం

పెనగలూరు, అక్టోబరు 29 ప్రభాతవార్త

గోవిందంపల్లె, రాజుపాళెం, లక్ష్మీపురంలో గడప గడపకు ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, ఎపి స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డిలు పాల్గొన్నారు. మండల పరిధిలోని ముద్రపల్లెలోని పలు గ్రామాల్లో శనివారం గడపగడప కార్యక్రమం ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతి నిధులు పాల్గొని వారి సమస్యలను పరిశీలించారు. ప్రతి కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల గురించి తెలియజేసి ఆ కుటుంబానికి ప్రభుత్వం నుంచి అందిన నగదు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శివయ్యనాయుడు, ఎంపిడిఒ వరప్రసాద్, మండల కన్వీనర్ కేతా చక్రపాణి, వ్యవ సాయ సలహాదారు శ్రీనివాసులరెడ్డి, ప్రభుత్వాఅధికారులు

స్కూల్ ఫీజులను నోటీస్ బోర్డులో ఉంచాలి

బద్వేలు రూరల్, నవంబరు 05 ప్రభాతవార్త :

ప్రైవేట్ కళాశాల, హై స్కూల్ ఫీజు వివరాలను నోటీసు బోర్డులో ఉంచా లని, రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్మాత్మకంగా తీసు కున్న విద్యా విధానాన్ని ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు అధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు సమాచారం ఉందని, దీనికి విద్యా శాఖ అధికారి ఏ పాఠశాలను కూడా విజిట్ చేసిన దాఖలాలు లేవని, అనేక మార్లు సంబంధిత అధి కారులకు ప్రైవేట్ స్కూళ్ళపై విన్నవించినా ఫలితం లేకపోయిందని, ప్రైవేట్ స్కూల్ ఫీజు వివరాలను నోటీసు బోర్డులో ఉంచే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మాల మహాసేన రాష్ట్ర కార్యదర్శి రవి పేర్కొన్నారు. ఏ పాఠశాలలో కూడా ఎస్సీ, ఎస్టీ బడుగు వర్గాలకు ఫీజు రీయింబర్స్‌మెంటు లేదని అన్నారు. దీనిపై విద్యా శాఖ అధికారి స్పం దించకుంటే జిల్లా కలెక్టరుకు నివేదిక అందిస్తామని తెలిపారు. ఇప్పటికైనా సదరు అధికారులు స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన ప్రైవేట్ స్కూల్ ఫీజు వివరాలను నోటీసు బోర్డులో ఏర్పాటుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వామపక్ష పార్టీల నాయకులు, సీనియర్ దళిత నాయకులు జకరయ్య, పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ఆవాజ్ కమిటీ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

– ఆవాజ్ కమిటీ అధ్యక్షులు ఎస్.ఏ.సత్తార్

బద్వేలు రూరల్, నవంబరు 05 ప్రభాతవార్త :

పట్టణంలోని ఆవాజ్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆవాజ్ జిల్లా 4వ మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆవాజ్ కమిటీ కార్యదర్శులు ఎస్.ఏ.సత్తార్, అన్వర్ బాష మరియు జ్యోతిరావ్ పూలే ఆశయ సాధన సమితి అధ్యక్షులు గురుమూర్తి ప్రసంగిస్తూ దేశ వ్యాప్తంగా ముస్లీం మైనారిటీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వీటి పరిష్కారం కొరకు గత 20 సంవత్సరాలుగా ఆవాజ్ కమిటీ నిరంతరం కృషి చేస్తోం దని, కేంద్ర ప్రభుత్వం ముస్లీం మైనారిటీల అభివృద్ధికి దూరం పెట్టిందని, ముస్లీంలపై ఎన్ఆర్సి, ఎన్పిఆర్, సిఎఎ, హిజాబ్, హలాల్ అని నల్ల చట్టాలు తెచ్చి తగాదాలు పెట్టి, బిజేపి అధికారంలో ఉన్న రాష్ట్రంలో నిరుపేదలు నివసిస్తున్న ముస్లీంల ఇళ్ళపై బుల్‌డోజర్లతో ఇళ్లను కూల్చేస్తూ ముస్లీం మైనారిటీ లను భయభ్రాంతులకు గురి చేసిందన్నారు. మహాసభ కడప నగరంలో యుటిఎఫ్ జిల్లా కార్యాలయం బాలాజీ నగర్ నందు ఈ నెల 30వ తేదీ జరుగునని, ఈ మహాసభలకు ముఖ్య అతిధులుగా ఆవాజ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎం.ఏ. గఫూర్, ఆవాజ్ రాష్ట్ర కన్వీనర్ ఎం.ఏ.చిట్టి హాజరవుతారని, ఈ మహాసభలకు జిల్లాలో ఉన్న మేధా వులు, అభ్యుదయవాదులు, ముస్లీం మైనారిటీలు పెద్ద ఎత్తున పాల్గొని జయ ప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆవాజ్ డివిజన్ కార్యదర్శి మస్తాన్, ఉపాధ్యక్షులు దావూద్ వలి, ఎస్.ఎ.రహీం, ఆవాజ్ నాయ కులు కె.బి.రసూల్, మొహమ్మద్ అలీ, అల్లా బకాష్, మౌలాలి, హుస్సేన్ పీరా, నాగూర్, గౌస్ బాషా, ముస్లీం పెద్దలు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

– సీఐటియు నాయకులు శ్రీనివాసులు, నాగేంద్ర బాబు

బద్వేలు, నవంబరు 05 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు చెల్లించాల్సిన వృత్తి ఆరోగ్య భత్యం (ఓహెచ్ఎ)ను రికవరీ చేయుటకు ఇచ్చిన ఉత్వర్వులను ఉపసంహరించుకొని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బద్వేలు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్జీవో కాలనీ వైఎస్సార్ విగ్రహం వద్ద నుండి నూతన మున్సిపల్ కార్యాలయం వరకు కార్మికు లతో ర్యాలీగా వెళ్ళి ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగేంద్ర బాబు మాట్లాడుతూ ఓహెచ్ఎను తిరిగి చెల్లిస్తామని పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ బహిరంగంగా మీడియా సమక్షంలో ప్రకటించి, అప్పటి నుండి ప్రతి నెల చెల్లిస్తున్న హెల్త్ అలవెన్స్‌లను తిరిగి కార్మికుల నుండి రికవరీ చేయాలని సిఎఫ్ ఎంఎస్ అధికారుల ఆదేశాల మేరకు రాష్ట్ర ఖజానా అధికారులు స్థానిక మున్సిపల్ అధికారులకు రికవరీ ఉత్తర్వులు ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, 13వ వార్డు కౌన్సిలర్ షేక్ మహమ్మద్ హాసన్, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాసులు, వృత్తి దారుల సంఘం జిల్లా కన్వీనర్ నాగరాజు, ఆటో యూనియన్ పట్టణ నాయకులు నరసింహులు, కళాకారుల సంఘం ఐతంపేట వెంకటరామయ్య యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాసులు, శివ కుమార్, కార్య నిర్వాహక అధ్యక్షులు హరి, ఉపాధ్యక్షులు దేవమ్మ, నాగేంద్ర బాబు, కార్య దర్శులు ప్రవీణ్, కోశాధికారి పాలయ్య, కమిటీ సభ్యులు సత్యరాజు, కృష్ణయ్య, పెంచలయ్య, రామమూర్తి, చంద్రశేఖర్, రంగనాయకులు, రామసుబ్బయ్య, కార్మికులు పాల్గొన్నారు.

ఆగిపోయిన ఆర్టీసీ బస్సు...ఇబ్బందిపడ్డ ప్రయాణికులు

దువ్వూరు, నవంబరు 5, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన దువ్వూరు బస్టాప్ సమీపంలో ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఆర్టీసీ బస్సు అకస్మాత్తుగా ఆగిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. వివరాల్లోకి వెళ్తే.. మైదుకూరు నుంచి ఆళ్లగడ్డకు వెళ్లే ఆర్టీసీ బస్సు దువ్వూరులో ప్రయాణికులను ఎక్కించుకొని ఆళ్లగడ్డకు వెళ్తుండగా ఆంజనేయస్వామి దేవాలయం వద్ద బస్సుకు చెందిన ముందు ఉన్న బేరింగ్ దెబ్బతినడంతో ఆగిపోయింది. దీంతో బస్సులోని సుమారు 30 మంది ప్రయాణికులు వేరే బస్సుల కోసం వేచి ఉండాల్సి వచ్చింది. కొందరు ఆటోలు, మరికొందరు ఆర్టీసీ బస్సు కోసం వేచి ఉన్నారు. కండీషన్‌లో లేని బస్సులు తిప్పడం వల్ల ఈ ఇబ్బందులు పడినట్లు ప్రయాణికులు వాపోయారు.

రైతు భరోసాకు దరఖాస్తు చేసుకోండి

దువ్వూరు, నవంబరు 5, ప్రభాతవార్త:

అర్హత ఉన్న రైతులు రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పథకానికి ఈనెల 30వ తేదీలోగా దరకాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అమర్ నాథ్‌రెడ్డి అన్నారు. అర్హత ఉన్న వారు ఆధార్, 1-బి, పాస్‌బుక్, బ్యాంకు ఖాతా పుస్తకాన్ని జిరాక్స్ కాపీలు సంబంధిత రైతు భరోసా కేంద్రాలు ఇవ్వాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వవారు రైతు భరోసా రాకుండా ఉంటే వారు కూడా తిరిగి తమకు చెందిన పత్రాలతో వీలహెచ్‌లను సంప్రదించాలన్నారు. రైతు బరోసా వస్తూ ఒక వేళ రైతు మరణించి ఉంటే వారి వారసత్వపు సర్టిఫికెట్ ద్వారా రైతు భరోసా నిధులు పొందవచ్చని వాటి పత్రాలు కూడా అక్కడే అందజేయాలన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని రైతు భరోసా కేంద్రంలో వినియోగించుకోవాలన్నారు.

లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న భక్తులు

పెండ్లిమర్రి, నవంబరు 5, ప్రభాతవార్త:

మండలంలోని చిన్నదాసరిపల్లె గ్రామంలో వవెలసిన వెయ్యి నూతుల కోనలోని లక్ష్మీ నరసింహ స్వామిని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారికి పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పిన్నిపాటి హరిప్రసాద్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశారు. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో వేద పండితులతో స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తాదులకు ఆలయ ఆవరణంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ముగిసిన గండిక్షేత్రంలో పవిత్రోత్సవాలు

చక్రాయపేట, నవంబర్ 5ప్రభాతవార్త:

సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం గండిక్షేత్రంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవాలు శనివారంతో ఘనంగా ముగిశాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి, చైర్మెన్ పినుపోలు రాఘవేంద్ర ప్రసాద్‌లు తెలిపారు. ఉత్సవాలు అక్టోబర్ 31వ తేదీ నుంచి నవంబర్ 3వ తేదీ వరకు ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి, వేద పారాయణదార్ రామమోహన్ శర్మ, అద్దంకికి చెందిన యాగ్నాచార్యులు అనంతాచార్యులు, రామకృష్ణాచార్యుల నేతృత్వంలో నిర్వహించామని తెలిపారు. అంకురార్పణతో మొదలైన ఉత్సవాలు శనివారం మహాపూర్ణాహుతి, మహా కుంభప్రోక్షణ, పవిత్ర విసర్జనతో శాత్తుమొరై, వేద విన్నపంతో అంగరంగ వైభవంగా పరిసమాప్తమయ్యాయని తెలిపారు. ఈ ఉత్సవాల్లో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ము కుంద రెడ్డి, దంపతులు, యావత్ సిబ్బంది పాల్గొన్నారు.

మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయి

– ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కడప ఏడురోడ్లు, నవంబరు 5, ప్రభాతవార్త:

మానసిక వికాసానికి క్రీడలు దోహదపడతాయి. ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమశాఖా మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా అన్నారు. అంతర్జాతీయ స్కేటింగ్‌కు ఎంపికైన రైల్వేకోడూరు చెందిన పునీత్‌రాంకు తన సొంత నిధుల నుంచి రూ.10వేల చెక్కును శనివారం స్థానిక తన నివాసంలో ఉప ముఖ్యమంత్రి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యను అభ్యసించడంతో పాటు క్రీడలలో కూడా రాణించాలన్నారు. క్రీడలు మానసిక వికాసాన్ని పెంపొందించడంతో పాటు ఆరోగ్యాన్ని శారీరక దృఢత్వాన్ని కలిగిస్తుందన్నారు. పునీత్‌రామ్ ఇప్పటికే వివిధ స్థాయిలో 43 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్ గెలవడం జరిగిందన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో గెలుపొంది అంతర్జాతీయ స్కేటింగ్‌కు ఎంపికైన ఇతను ఇందులో కూడా గెలుపొంది మన రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

25 డివిజన్‌లో మనబడి నాడు-నేడు భూమి పూజ

కడప కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందని కార్పొరేటర్ సూర్యనారాయణ, ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నాగ మల్లిక, వైసీపీ నాయకులు శివకేశలు అన్నారు. 25వ డివిజన్ కార్పొరేటర్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం కడప 20వ వార్డు గాండ్లవీధిలోని నగరపాలక ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులను ప్రారంభించారు. పాఠశాలకు రెండు అదనపు తరగతులకు కేటాయించడం ద్వారా వాటికి సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, యాసిన్ బేగం, సచివాలయ సిబ్బంది, రఫీ, సీఆర్పీ కృష్ణ పాల్గొన్నారు.

సమీకృత సాగునీరు పరివర్తనపై అవగాహన సదస్సు

ఓబులవారిపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు రైతులకు, ప్రజలకు అందేలా యువ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చొరవ చూపుతున్నారని వ్యవసాయాధికారి శ్రీరాములు అన్నారు. శనివారం మంగంపేట రైతు భరోసా కేంద్రంలో రైతు సమస్యలను రైతుల పంటకు వాడే ఎరువులు, తదితరవాటి గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖాధికారులు, అసిస్టెంట్ ఏవో మధు, పాల్గొన్నారు.

కత్తి నరసింహారెడ్డికి ఓటు అడిగే అర్హత లేదు

వేంపల్లె, నవంబరు 05, ప్రభాతవార్త :

శాసనమండలి సభ్యులుగా ఏనాడూ ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాల సమస్యలపై కానీ, అందులో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలపై నోరు మెద పని కత్తి నరసింహారెడ్డికి ఓటు అడిగే అర్హత లేదని ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్య సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు భూమిరెడ్డి విజయ భారతి అన్నారు. శనివారం వేంపల్లెలో ఆమె విలేకర్లతో మాట్లాడారు. కరోనా సమయంలో ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాలు ఆత్మహత్యలు చేసుకున్నారని, మరికొందరు అప్పుల పాలయ్యారన్నారు. అలాంటి వారిని ఎమ్మెల్సీ హోదాలో కనీసం పరామర్శ చేయడానికి ఆయనకు సమయం లేదా అని ఆమె ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలలను ఇంటర్ విద్యతో అప్‌గ్రేడ్ చేసే ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇవ్వాలని ఆయన ఏసిన పోరాటం ఏమైందని, ఆ ఉద్యమాన్ని నీరు గార్చడానికి ఎంతకు అమ్ముడుపోయారని ప్రశ్నించారు. ప్రైవేటు జూనియర్ కళాశాలల యాజమాన్యాలు పనిచేసే సిబ్బంది కత్తి నరసింహారెడ్డికి వ్యతిరేకంగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.

జగన్ పాలనలో మార్కెట్ యార్డులకు మహర్ధశ

రాయచోటి రూరల్, నవంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలోని రైతులకు మనోస్థైర్యం, భరోసా కల్పించదేందుకు జగనన్న ప్రభుత్వం కంకణం కట్టుకుని వెన్నుదన్నుగా నిలుస్తోందని జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు కాకాని గోవర్ధన్ రెడ్డి, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిలు పేర్కొన్నారు. శనివారం రాయచోటి పట్టణంలోని సాయి శుభ కల్యాణ మండపంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్ , సభ్యుల ప్రమాణ స్వీకార కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా వారుహాజరయ్యారు. కమిటీ చైర్మన్‌గా వండాడి వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా తబ్రేజ్ ఖాన్, ఇతర కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

గాయపడిన రఫిని పరామర్శించిన రమేష్ రెడ్డి

రాయచోటి, నవంబర్ 5 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం బజాజ్ షోరూం ఎదురుగా ద్విచక్ర వాహనంపై రోడ్డు ప్రక్కన నిలబడిన రఫీని వేగంగా లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి గాయపడిన రఫీని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు విషయం తెలుసుకున్న రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్ కుమార్ రెడ్డి హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి గాయపడిన రఫీని పరామర్శించారు ఆస్పత్రి సిబ్బందితో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని అవసరమైతే వేరే హాస్పటల్ కు తరలించాలని రఫీ బంధువులకు సూచించారు రమేష్ కుమార్ రెడ్డి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసు నమోదు చేయండి

పులివెందుల, నవంబరు 05, ప్రభాతవార్త :

పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలానికి చెందిన నాయీ బ్రాహ్మణురాలైన లక్ష్మి అనే మహిళపై హత్యాయత్నం చేసిన వారిపై కేసు నమోదు చేయాలని అఖిల భారత నాయీ బ్రాహ్మణుల అధ్యక్షురాలు భవ్య ఫిర్యాదు చేశారు. శనివారం చక్రాయపేటకు వెళ్లి పోలీసులను ఆమె కలిశారు. మదనపల్లె లక్ష్మి అనే నాయీ బ్రాహ్మణురాలిపై సల్మా ఆమె భర్త కలిసి కులం పేరుతో దుర్భాషలాడుతూ ఆమెను గాయపరిచారని తెలిపారు. స్థానికులు గమ నించి ఆమెను దగ్గరంలోని ప్రథమ చికిత్సా కేంద్రానికి తీసుకువెళ్లగా కడప రిమ్స్‌కు రెఫర్ చేశారన్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయా లని ఆమె ఎస్సైని కోరారు.

పులివెందుల అర్బన్ ఎస్సైగా యస్.కె.హుసేన్

పులివెందుల రూరల్, నవంబరు 05, ప్రభాతవార్త :

పులివెందుల అర్బన్ ఎస్స

చంద్రబాబు కాన్వాయ్‌పై దాడి హేయమైన చర్య

మదనపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై దాడి చేయడం హేయమైన చర్య అని టిడిపి నియోజకవర్గ నాయకులు శ్రీరామినేని జయరామ్‌నాయుడు తెలిపారు. శనివారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం నందిగామలో చంద్రబాబునాయుడు కాన్వాయ్‌పై వైకాపా గుండాలు దాడిచేయడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు. వైకాపా దౌర్జన్యపాలనకు రోజులు దగ్గర పడుతున్నా యన్నారు. ప్రజలే తగిన బుద్ధి చెప్పేకాలం త్వరలోనే ఉందన్నారు. నాలుగు రోజుల క్రితం మాజీ మంత్రి అయ్యన్న పాత్రున్ని అర్ధరాత్రిలో అరెస్టు చేయడం కూడా జరిగిందన్నారు. ఆయన అరెస్టు పట్ల హైకోర్టు అక్షింతలు కూడావేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వైకాపా నాయకులు దౌర్జన్యాలు రోజు రోజుకు మితిమీరుతున్నాయన్నారు. వచ్చే 2024ఎన్నికల్లో వైకాపాకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

ఆదిత్య కళాశాలలో లీగల్ అవైర్‌నెస్ ప్రోగ్రాం

మదనపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం లీగల్ అవైర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయం, చట్టం ర్యాగింగ్ వలన కలిగే అన ర్థాలు గురించి వివరించారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏ విధంగా ముందుకు కొనసాగాలో వివరించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లా డుతూ విద్యార్థులకు ర్యాగింగ్‌పై అవగాహన కల్పిం చారు. వాటి వలన కలిగే ఇబ్బందులు గురించి వివరించారు. తాలూకా సిఐ సత్య నారాయణ మాట్లాడుతూ విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలు, భవిష్యత్తు లో ఎదుర్కొనే సమస్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సొసైటి ఎన్‌జిఓ సుబద్ర, ఏఓ సుజాత, హెచ్‌ఓడిఎస్ అధ్యాపకులు పాల్గొన్నారు.

తగ్గుతున్న టమోటా ధరలు

మదనపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త :

టమోటా ధరలు గత వారం రోజు లుగా తగ్గుముఖం పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. శని వారం టమోటా మార్కెట్‌యార్డులో పది కేజీల టమోటా బాక్స్ రూ.146నుంచి 160ల వరకు ధర పలికింది. గతంలో రూ.300లనుంచి 400ల వరకు ధర పలికిన టమోటా ధరలు ఉన్నఫలంగా ధరలు తగ్గడంతో రైతులు నష్టాలు చవి చూస్తున్నారను. వర్షం వల్ల టమోటాలు దెబ్బతినడం, బయట ప్రాంతాల్లో టమోటాకు డిమాండ్ లేకపోవడంతో ధరలు తగ్గుతున్నాయని వ్యాపారస్తులు చెబుతున్నారు. అంతేకాకుండా మార్కెట్‌కు టమోటాలు అత్యధికంగా దిగుబడి వస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు టమోటా పంట బాగా దెబ్బతింది. సాగు కూడా ఎక్కువుగా ఉండడం వల్ల ధరలు రోజురోజుకు తగ్గుతున్నాయి.

ఏటిఎం మోసగాడి అరెస్టు

రూ.3.50లక్షలు, నాలుగు ఏటిఎం కార్డులు స్వాధీనం

మదనపల్లెక్రైం, నవంబర్ 5 ప్రభాతవార్త :

అమాయక ప్రజలను మోసం చేయడానికి ఏటిఎం సెంటర్లను ఎంచుకొని డబ్బులు డ్రా చేయాలని వచ్చిన ప్రజలను మోసం చేసి డబ్బులు తీసేసి జల్సాలు చేస్తున్న మోసం మదనపల్లెలో జరిగింది. పోలీసుల కథనం మేరకు పట్టణంలో ఏటిఎంలో మోసపోయిన బాధితుల ఫిర్యాదు మేరకు కడప జిల్లా మైదుకూరు మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఓబుల్‌రెడ్డి జల్సాలకు అలవాటు పడి నేరాలు చేస్తూ హైదరాబాద్‌లోని రామోజీ ఫిలింసిటీలో ఉన్న జూనియర్ ఆర్టిస్టులతో కలసి విలాసాలు చేసేవాడు. ఇతనిపై గతంలో కడప, కర్నూల్, నంద్యాల ప్రాంతాల్లో పల కేసులు నమోదుఅయ్యాయి. ఇతను తన ప్రియురాలతో కలసి షాపింగ్ చేస్తున్న సమయం లో సాంకేతిక పరిజ్ఞానం సాయంతో అతని మొబైల్‌నెంబర్‌ను ట్రేస్ చేసి అతనిని గుర్తించి మదనపల్లె సిటిఎం రోడ్డులోని ఎస్‌బిబి మెయిన్ బ్రాంచ్ ఏటిఎం వద్ద అరెస్టు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు. ఇతని వద్దనుంచి రూ.3.50లక్షలు, నాలుగు ఏటిఎం కార్డులను స్వాధీనం చేసుకొన్నామన్నారు. ఈ సందర్భంగా రెండవ పట్టణ సిఐ మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలు ఏటిఎం సెంటర్ల వద్ద డబ్బు డ్రా చేసేటప్పుడు అప్ర మత్తంగా ఉండాలని నూతన వ్యక్తులను నమ్మరాదని తెలిపారు. కేసు దర్యాప్తులో మదనపల్లె రెండవ పట్టణ ఎస్ఐ చంద్రమోహన్, క్రైమ్‌పార్టీ సిబ్బంది హెడ్‌కానిస్టేబుల్స్ శంకర్, శ్రీని వాసులు, కానిస్టేబుల్స్ రాఘవరెడ్డి, అబ్దుల్లా, మునిరత్నం, ప్రసాద్, భద్ర నాయక్, క్రైమ్‌పార్టీ సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందినుట్ల సిఐ తెలిపారు.

మండల సమస్యలపై జడ్పి సమావేశంలో ప్రస్తావన

రామసముద్రం, నవంబర్ 5 ప్రభాతవార్త :

ఉమ్మడి చిత్తూరుజిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలోజడ్పిటిసి సిహెచ్ రామ చంద్రారెడ్డి మాట్లాడుతూ నారిగానిపల్లె, అల్లిపల్లి గ్రామాల్లో ప్రాథమిక పాఠశాలను మంజూరు చేయాలని, స్థానిక జడ్పిహైస్కూల్‌లో తాగునీటి అవసరాలకు బోరు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలని కస్తూరిబా స్కూల్ పిల్లలకి వేటినీటి సౌకర్యార్థం సోలార్ వాటర్ ప్లాంట్‌ను మంజూరు చేయాలని, రామ సముద్రంను డార్క్‌ఏరియాను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. దీనికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సానుకూలంగా స్పందించి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

నాడు-నేడు పనులలో నాణ్యత పాటించాలి : ఏపిఎం

కలికిరి, నవంబర్ 5 ప్రభాతవార్త:

మండలంలో నాడు-నేడు పథకంలో మంజూరై జరుగుతున్న పనులలో నాణ్యత పాటించాలని వెలుగు ఏపిఎం దేవసేన, ఎంఈఓ రంగనాథరెడ్డిలు ఉపా ధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలో నాడు-నేడు ఆధ్వర్యంలో జరుగుతున్న కలికిరి పంచాయితీ చెరువు ముందరపల్లె పాఠశాల భవనం పనులను అదే విధంగా కలికిరి ఎంపియూపి స్కూల్ పనులను, ఎంపిపి ఉర్దూ పాఠశాల భవన పనులను, ఇందిరమ్మ కాలనీ జడ్పిహైస్కూల్‌లో జరుగుతున్న పనులను చదివేవాండ్లపల్లె యూపిపాఠశాల భవనంలో జరుగుతున్న పనులను ఏపిఎం, ఎంఈఓలు ఆకస్మికంగా పరిశీలిం చారు. ఈసందర్భంగా చదివేవాండ్లపల్లె పాఠశాల భవనం పనులు ప్రారంభం కానప్పటికి నిధులు ఖర్చుపెట్టినట్లు తనిఖీల్లో బయటపెట్టినట్లు తెలిసింది. ఈ సందర్భంగా ఏపిఎం మాట్లాడుతూ నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని అదే విధంగా పనులలో కూడా నాణ్యత పాటించాలని ఆమె పేర్కొన్నారు.

గౌరీదేవికి వెండి మకరతోరణం వితరణ

వేంపల్లె, నవంబరు 05, ప్రభాతవార్త :

వేంపల్లెలోని గౌరీదేవి ఆలయంలో కార్తీక మాసోత్స వాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 3 కిలోల వెండి మకర తోరణాన్ని ఎంపీటీసీ పద్మా రెడ్డిరాజ్‌కుమార్, సతీమణి జయలక్ష్మిదేవి, కుమా రులు పద్మా, ప్రవీణ్‌కుమార్, పద్మా సంపత్‌కుమార్, కోడలు పద్మా అర్చన కుటుంబ సమేతంగా కలిసి అమ్మవారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు కొత్తూరు రెడ్డెయ్య, బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళ్లాయప్ప కటిక చంద్రశేఖర్, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

మా గెలుపు నల్లేరుమీద నడకే : టిడిపి

కడప, నవంబర్ 05, ప్రభాతవార్త:

మా గెలుపు నల్లేరుమీద నడకే, తమ గెలుపును ఆపడం ఎవరితరం కాద ని భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యనిరా ్వహక కార్యదర్శి హరి ప్రసాద్ అన్నారు. స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సామావేశంలో వారు మాట్లాడుతూ అధికార పార్టీకి చెందిన నాయ కులు దాడులకు, దౌర్జాన్యాలకు, పట్టభద్రులను భయ భ్రాంతులకు గురిచేసి గెల వాలనే పరితపిస్తున్నారని వారి ఆశలు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అడియా సలు అవుతాయని జోష్యం చెప్పారు. అధికార పార్టీ చేస్తున్న ప్రలోభాలను పట్టభద్రులు మోసపోరాదని గుర్తుచేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ వీటిపై దృష్టి పెట్టి ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేల గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. సచివాలయ ఉద్యోగులు నిఖచ్చిగా వ్యవహరిం చాలన్నారు. వైసీపి కార్యకర్తలు పార్టీకి అనుకూలంగా పనిచేసే పరిస్థితి లేద న్నారు. చంద్రబాబుపై దాడులకు దిగడం వైసీపి రాక్షస రాజకీయాలకు నిదర్శన మన్నారు. టిడిపి నేతలపై పెట్టిన కేసులను న్యాయస్థానాలు తిరస్కరిస్తుంటే తిరిగి కేసులు పెట్టడం వారికి పరిపా టైందన్నారు. చంద్రబాబు, లోకేష్ జోలికి వస్తే ఇక నుండి చూస్తు ఊరుకునేది లేదన్నారు. సమావేశంలో టిడిపి పార్లమెంట్ మీడియా కో ఆర్డినేటర్ జనార్ధన్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమర్‌నాథరెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాసపేట శివ తదితరులు పాల్గొన్నారు.

చిలుక ద్వాదశి క్షరీబ్ధి ద్వాదశి పూజలు

కమలాపురం, నవంబరు 5, ప్రభాతవార్త:

చిలుక ద్వాదశిని పురస్కరించుకొని ఈ రోజున అన్నదానం చేస్తే సూర్య గ్రహణ సమయంలో పవిత్ర గంగ తీరాన కాశీక్షేత్రంలో కోటి మందికి అన్నదానం చేసి నంత పుణ్యఫలం లభిస్తుందని పురా ణాలలో తెలిపారు. పాల సముద్రం నుంచి సకల సిరులతో ఆవిర్భవించిన లక్ష్మీ దేవిని శ్రీహరి పరిణయమాడిన శుభ తిథి కావడంతో కమలాపురంలో పలువురి ఇళ్లలో మహిళలు శనివారం చిలుక ద్వాదశి క్షీరాబ్ధి ద్వాదశి సందర్భంగా శ్రీకృష్ణ, తులసీ పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.

శివ స్వాములకు అన్నదాన కార్యక్రమం

కమలాపురం, నవంబరు 5, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణ శివారుల్లోని పుట్లంపల్లె గ్రామం వద్ద వెలసిన పురాతన శ్రీశ్రీ కంచి వరదరాయ స్వామి దేవాలయంలో శనివారం శివమాల, అయ్యప్ప మాలలు ధరించిన స్వాములకు పట్టణంలో దాదాపు 200 మంది పైగా వివిధ దైవమాలలు ధరించిన స్వాము లకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమీప ప్రజలు, భక్తులు తరలివచ్చారు. అన్నదాన మహా పుణ్య కార్యక్రమమని పలువురు కొనియాడారు. కార్యక్రమంలో గురుస్వామి, పల్లె రామసుబ్బారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, మల్లేష్, శ్రీనివాసరెడ్డి, పలువురు స్వాములు పాల్గొని అన్నదానం స్వీకరించారు.

ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి కెనరా బ్యాంక్ సహకారం

కడప ఎడ్యుకేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:

జిల్లాలోని ఎస్సీ, ఎస్టీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల ద్వారా రుణాలు అందించడానికి కెనరా బ్యాంక్ ప్రోత్సాహం ఎల్లప్పుడు ఉంటుం దని, ఎస్సీ, ఎస్టీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దడంలో కెనరా బ్యాంకు కీలక పాత్ర పోషిస్తోందని కెనరా బ్యాంక్ డీఎం ఎం.వి.సాయినాథ్ తెలిపారు. కెనరా బ్యాంక్ రుణాల ద్వారా ఏపీసీ ఆర్టీసీ సంస్థకు తీసుకున్న బస్సులను కెనరా బ్యాంక్ డీఎం సాయినాథ్, మేనేజర్ శ్రీకాంత్, కెనరా బ్యాంక్ రుణాల అధికారి కిరణ్, ట్రైబల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ టిక్కీ, జిల్లా కన్వీనర్ రామమూర్తి నాయక్ ఆధ్వర్యంలో లబ్ధిదారులు తీసుకున్న బస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని కెనరా బ్యాంక్ ఎస్సీ ఎస్టీలను పారిశ్రామికవేత్త లుగా తీర్చిదిద్దుటకు తమ వంతు కృషి ఎల్లప్పుడూ ఉంటుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. కెనరా బ్యాంక్ తక్కువ వడ్డీతో లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ వారు ముందుకెళ్లడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంక్ అధికారులు దయా తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

కడప కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:

కడప నగర అభివృద్ధి పనుల పురోగతిపై నగర కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్‌చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్‌బాషా, కడప నగర మేయర్ కె.సురేష్‌బాబులు సమీక్ష నిర్వహిం చారు. కడప నియోజకవర్గంలోని డివిజన్లకు మంజూరైన అభివృద్ధి పనులు, 15వ ఫైనాన్స్ పనుల పురోగతిపై చర్చించారు. సమావేశంలో కార్పొరేటర్లు కార్పొరేటర్లు చెన్నయ్య, మల్లికార్జున, సూర్యనారా యణ, నాయకులు కిరణ్, శ్రీరంజన్‌రెడ్డి, సుబ్బరాయుడు, రెడ్డి ప్రసాద్, బంగారు నాగయ్య పాల్గొన్నారు.

డ్రైవర్లకు అటెండర్లకు యూనిఫాం పంపిణీ

కడప కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:

వాహన డ్రైవర్ల అటెండర్లు యూని ఫాంలు ధరించి విధులకు హాజరు కావా లని కడప నగర మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్‌చంద్‌లు ఆదేశించారు. శనివారం కడప కార్పొరేషన్ లోని మేయర్ చాంబర్‌లో పారిశుద్ధ్య వాహన డ్రైవర్లకు, అటెండర్లకు యూని ఫాంలను కడప నగర మేయర్ సురేష్‌బాబు, కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఎంహెచ్‌వో ప్రశాంత్ వర్ధన్, ఆర్ఐ విశ్వనాథ్‌రెడ్డి, సూపర్‌వైజర్ భరత్‌కుమార్, సెక్రటరీ చెంచులక్ష్మి, కార్పొరేటర్లు శివకోటిరెడ్డి, రామలక్ష్మణ్‌రెడ్డి, లక్ష్మయ్య, రెడ్డి ప్రనసాద్, కిరణ్ పాల్గొన్నారు.

ఇక నిర్మాణ పనులు వేగవంతం

కడప కార్పొరేషన్, నవంబరు 5, ప్రభాతవార్త:

కడప నగరంలో జరుగుతున్న నిర్మా ణ పనులను వేగవంతం చేస్తామని కమి షనర్ జి.సూర్య సాయి ప్రవీణ్ చంద్ పేర్కొన్నారు. శనివారం మార్నింగ్ విజిట్ లో భాగంగా కాగితాలపెంట, నబీకోట ప్రాంతాలను తనిఖీ చేశారు. కాగితాల పెంట ప్రాంతం నందు పూర్తయిన సీసీ రోడ్డు నిర్మాణ నాణ్యతను సంబంధిత ఇంజినీరింగ్ విభాగ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం కాగితాలపెంటలోని జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పనులకు సంబంధించిన ప్రణాళిక సిద్ధం చేసుకొని పను లను చేపట్టాలని సంబంధిత అసిస్టెంట్ ఇంజినీర్, వార్డు అమినేటీస్ సెక్రటరీలకు ఆదేశించారు. నబీకోట ప్రాంతంలో పూర్తయిన సీసీ రోడ్డు, డ్రైన్ నాణ్యతను పరిశీలించి స్థానికులతో మాట్లాడారు.

మదనపల్లె టు హైదరాబాద్‌కు మూడు బస్సులు

మదనపల్లె, నవంబర్ 5 ప్రభాతవార్త :

మదనపల్లె నుండి హైదరాబాద్‌కు రోజూ మూడు బస్సు సైర్వీసులు నడపనున్నట్లు వన్‌డిపో మేనేజర్ వెంకటరమణారెడ్డి తెలిపారు. బిహెచ్‌ఈఎల్ 1, సికింద్రబాద్, మరోకటి జీడిమెట్లకు ప్రతిరోజూ సూపర్ లెక్జరీ బస్సులు మదనపల్లె వన్‌డిపో నుంచి నడుస్తాయన్నారు. ఈ బస్సులు అన్నింటికి కొత్తగా సీట్లు వేయడం జరిగిందన్నారు. ప్రతి సీటుకు చార్జర్, టీవిలను పెట్టడం జరిగిం దన్నారు. ముదిగుబ్బ, బత్తలపల్లె స్టేజిలు తగ్గించి మదనపల్లె నుంచి హైదరాబాద్ వరకు ప్రయాణించే సమయం కూడా తగ్గించడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

– మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ షాజహాన్ బాషా

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా నియమితులైన షాజహాన్ బాషా శనివారం స్థానిక ఎంపీపీ నివాసంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డిని గజ మాలతో సత్కరించి మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. తనకు మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్‌గా నియమించడానికి సహకరించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డికి లక్కిరెడ్డిపల్లె ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డికి రుణపడి ఉంటానని షాజహాన్ బాషా తెలి పారు. తనను గుర్తించి తనకు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్‌గా నియమించి నం దుకు పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసి పార్టీ ప్రతిష్టకు పాటుపడతానని షాజ హాన్ తెలిపారు. కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీ టీసీ లక్ష్మీనారాయణ, వైఎస్ఆర్‌సీపీ నాయకులు శంకర్‌రెడ్డి, తాజ్, నాసిర్ ఉన్నారు.

మానవతా సంస్థ విద్యార్థికి పరీక్ష ఫీజు వితరణ

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లెలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో మొదటి సంవ త్సరం బైపీసీ చదువుతున్న గౌతమికి కుటుంబ ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బం దులు పడుతున్న సందర్భంగా విద్యార్థినికి మానవతా సంస్థ శనివారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఛైర్మన్ బాల సుబ్రమణ్యం, డైరెక్టర్ సామల నరసింహారెడ్డి, మానవతా సభ్యులు శివయ్య, గోపాల్ అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు శాంతయ్య, గంగిరెడ్డి, కళ్యాణి పాల్గొన్నారు.

జివో నెం.21ను రద్దు చేయాలి: ఎఐటియుసి

గాలివీడు, నవంబర్ 5ప్రభాతవార్త:

రాష్ట్రంలో ఆటో, ట్రాన్స్‌ఫోర్ట్ కార్మికులపై పెద్ద మొత్తంలో జరిమానాలు విధించేలా రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జివో నెం.21ను తక్షణమే రద్దు చేయాలని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శనివారం గాలివీడు సంత మైదానంలో ఆటో డ్రైవర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ వాహన యజమానులతో పాటు ఆటో డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి కార్మికునికి వాహన మిత్రను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటర్ వెహికల్ చట్ట సవరణతో మొత్తం ట్రాన్స్‌ఫోర్ట్ రంగమే సంక్షోభంలోకి పోయిందన్నారు. కేంద్రం తెచ్చిన చట్ట సవరణతో రాష్ట్ర ప్రభుత్వం భారీ జరిమానాలకు జీవోలను జారీ చేసిందన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని తెలిపారు. ఒక వైపు పెట్రోల్, డీజల్ ధరలు పెంచి, మరోవైపు ట్రాన్స్‌ఫోర్ట్ ధరలను విపరీతంగా పెంచి ఆటో రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గాలివీడులో ఆటో డ్రైవర్లు అన్ని రకాల ట్యాక్స్‌లు, గేట్ కడుతున్నారని రెవెన్యూ, పంచాయతీ, పోలీసు అదికారులు ఆటోలు నిలుపుకోవడానికి స్థలాలు కేటాయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరిభాస్కర్, డ్రైవర్లు మహమ్మద్ అలీ, నిస్సార్ బాషా, రాజు, లక్ష్మణనాయుడు, మస్తాన్ వలీ, పునీత్, వెంకటేష్, జి. రమణ, రెడ్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు అండగా ఉంటా

– నియోజకవర్గ ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, నవంబరు 5, ప్రభాతవార్త:

ప్రభుత్వం జారీ చేసిన రహస్య జీవోను రద్దు చేసి వెంటనే కాంట్రాక్టు కార్మికులకు న్యాయం చేయాలని తెదేపా జమ్మలమడుగు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి తెలిపారు. శని వారం స్థానిక తెదేపా కార్యాలయంలో ఆర్‌టీపీపీలోని కాంట్రాక్టు మరియు ఔట్‌సోర్సింగ్ బాధితులు కలిసి తమ గోడును విన్నవించారు. ఈ సందర్భంగా భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు భూ నిర్వాసితులకు ప్రభుత్వం అన్యాయం చేస్తూ కొత్త జీవో 163 విడుదల చేయడం చాలా బాధాకరమన్నారు. గత 15 సంవత్సరాల నుంచి కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్నారని అందులో దాదాపు 1000 నుంచి 12వందల మంది ఉన్నారన్నారు. ఆర్‌టీపీపీకి భూములు ఇచ్చిన వవారు 150 మంది ఉన్నారని ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే బాధితులకు 2008 లో జీవో నెంబరు 98 ప్రకారం భూ నిర్వాసితులకు న్యాయం చేసి ఆదుకోవాలన్నరు. లేనిపక్షంలో వారి తరుపున న్యాబద్ధంగా కాననీ, నిరసన పంతాలో కానీ అండగా ఉంటామని బాధితులకు హామీ ఇచ్చారు. కాంట్రాక్టు కార్మికులు పొన్నా చంద్ర, రాంప్రసాద్, కుమార్ రాజా, శివశంకర్, సూర్యన్‌కుమార్‌రెడ్డి, వెంకట కృష్ణ, భూపేష్‌రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

సామాజిక సర్వే నిష్పక్షపాతంగా నిర్వహించండి

తంబళ్లపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో జరిగే ఉపాధి హామీ సామాజిక సర్వే నిష్పక్ష పాతంగా జరపాలని ఎస్ఆర్పీ జేఎస్ రాజు సూచించారు. శనివారం ఎంపీడీవో ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన అధికారులు సమీక్షలో ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో జరిగిన ఉపాధి పనులతో పాటు పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ హౌసింగ్, ఫారెస్ట్ శాఖల అధికారులు, క్షేత్ర సహాయకులు వెంటనే సామాజిక తనిఖీ బృందానికి సిబ్బందికి అందజేయాలన్నారు. పంచాయతీ పరిధిలో సామాజిక సర్వే పూర్త యిన తరువాత సర్పంచ్, ఎంపీటీసీ, కార్యదర్శి, అధికారుల సమస్యలు గ్రామ సభ జరిపి జరిగిన అభివృద్ధి పనులను సభకు వివరించాలన్నారు. పంచాయతీల వారీగా గ్రామ సభలు ముగిసిన అనంతరం చివరగా మండల స్థాయిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, అబ్జర్వర్లు ఎదుట ఓపెన్ ఫోరం నిర్వహించి అభివృద్ధి పనులపై చర్చ జరుగుతుందన్నారు. సమీక్షలో ఏపీలో మాధవి, ఏఈలు అశోక్, హరినాథ్, డీఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరోగ్య సూత్రాలు ఖచ్చితంగా పాటించాలి

తంబళ్లపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి ఆరోగ్య సూత్రాలు పాటించి వ్యాధులకు దూరంగా ఉండాలని వైద్య విస్తరణ అధికారి వెంకట రమణ సూచించారు. శనివారం స్థానిక కస్తూర్బా బాలికల గురుకులంలో విద్యార్థులకు నేత్ర వైద్య సహాయకులు రెడ్డప్పరెడ్డి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీహెచ్‌ఈవో మాట్లాడుతూ విద్యార్థులు దోమ కాటుకు గురి కాకుండా దో తెరలు వాడాలని, కిటికీలకు మెస్ ఏర్పాటు చేయాలని తాగునీరు కాచి వడబోసి తాగాలని, వేడిగా ఉన్న భోజనం భుజించాలని ముఖ్యంగా పరిశుభ్రత పాటించా లని సూచించారు. మలేరియా, టైఫాయిడ్, డెంగీ వ్యాధుల నివారణోపాయాలు సూచించారు. బాలికలకు చలి, జ్వరం, ఒంటి నొప్పులకు మందులు పంపిణీ చేశారు. ఆయన వెంట ఏఎన్ఎం కుల్తీజ, ఎంఎల్‌హెచ్‌పీ కీర్తి, ఆశా కార్యకర్త విజయకుమారి, కస్తూర్బా ప్రిన్సిపల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఆపస్ జిల్లా ఉపాధ్యక్షులుగా రవీంద్రరెడ్డి ఎన్నిక

వాల్మీకిపురం, నవంబరు 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షులుగా రవీం ద్రరెడ్డి ఏక గ్రీవంగా ఎంపికైయ్యారు. స్తానిక పీవీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పాఠశాల సహాయకులు(జీవశాస్త్రం)గా పనిచేస్తున్నారు. జిల్లా అధ్యక్షులు కె.రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏక గ్రీవంగా ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపస్ ఉపాధ్యాయసంఘం సమస్యల ప

చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపండి

ఓబులవారిపల్లె, నవంబరు 5, ప్రభాతవార్త:

సమాజంలో చట్టవ్యతిరేక కార్యకలా పాలపై పోలీసులు ఉక్కు పాదం మోపాలని రాజంపేట డీఎస్పీ విజయ భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఓబుల వారిపల్లె పోలీసు స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులను, స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ సమా జంలో అల్లర్లకు పాల్పడినా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్పించినా, ఎటువంటి సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా వారిపై ఉక్కుపాదం మోపాలని ఆయన సూచించారు. సమస్యలతో వచ్చిన వారిని మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యలు పరిష్కరించాలని, ఎటువంటి కేసులను పెండింగ్ ఉంచరా దన్నారు. కార్యక్రమంలో రైల్వేకోడూరు సీఐ విశ్వనాథ్‌రెడ్డి, ఓబులవారిపల్లె ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి, పోలీసులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తాం

మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

రాజంపేట అర్బన్, నవంబరు 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల తీరు మార్చుకోకపోతే ఉద్యం తీవ్రతరం చేస్తామని సిఐటియు జిల్లా కార్యదర్శి సి.రవికుమార్ హెచ్చరించారు. శనివారం మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెడికల్ ఇన్సూ రెన్స్‌లు, జీతం నుంచి రికవరి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం శోచణీయమన్నారు. కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వకుండా తీవ్ర జాప్ యం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ ఓబయ్య, జిల్లా సహాయ కార్యదర్శి లక్ష్మీదేవి, జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఓబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్, రవిశంకర్, సురేష్, పాలమ్మ, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా 16 ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు

కడప లీగల్, నవంబరు 5, ప్రభాతవార్త:

జిల్లా వ్యాప్తంగా 19 ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు మరియు 350 ప్రాంతాల్లో ఇంటింటి న్యాయ ప్రచారాలు నిర్వహించడం జరిగిందని సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె శనివారం మాట్లాడుతూ నగరంలో ఉన్న రీజనల్ ఏపీజీబీ నందు ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్ మిరయు లోక్ అదాలత్ అనే అంశంపై వివరించారు. ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సూచన మేరకు ఈ న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 350 ప్రాంతాల్లో 17500 మందికి ఇంటింటి న్యా ప్రచారం 19 ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. పాన్ ఇండియా అవేర్‌నెస్ కార్యక్రమాల్లో భాగంగా కడప న్యాయ మూర్తులైన ప్రదీప్‌కుమార్ మొబైల్ కోర్టు జడ్జీ, షేక్ రియాజ్ సెకండ్ ఏడీఎం శ్రీమతి హేమ స్రవంతి, ఎక్సైజ్ జడ్జీ నందిని ఫస్ట్ ఏడీఎం, మోతీలాల్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ షేక్ పెద్ద కాసీం 3 ఏడీఎం పలు ప్రాంతాల్లో న్యాయ విజ్ఞాన సదస్సులు ఇంటింటి న్యాయ ప్రచారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారా లీగల్ వాలంటరీలు, లావిద్యార్థులు, ఎన్‌జీవోలు, అంగన్‌వాడీ టీచర్లు, పంచాయతీ శాఖ ఉద్యోగులు, ప్యానెల్ న్యాయవాదులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష

కడప కార్పొరేషన్, నవంబర్ 5ప్రభాతవార్త:

కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషాతో కలిసి.. కడప నగర అభివృద్ధి పనుల పురోగతిపై.. నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనా లతో సమీక్షించారు. శనివారం కడప నగరపాలక సంస్థ మేయర్ ఛాంబర్ లో.. నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో.. కడప నియోజకవర్గంలోని డివిజన్లకు మంజూరైన అభివృద్ధి పనులు -15వ ఫైనాన్స్ పనుల పురోగతి పై.. ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, నగర మేయర్ %ఉ% వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు సురేష్ బాబు లతో సంబందిత మున్సిపల్ అధికారు లతో చర్చించారు. ఈ సమావేశంలో నగర కార్పొరేటర్లు, వైస్సార్సీపీ కార్పొరేటర్లు చెన్నయ్య, కిరణ్, మల్లికార్జున, శ్రీరంజన్, సుబ్బారాయుడు, సూర్యనారాయణ, రెడ్డి ప్రసాద్, బంగారు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలోనే పేదలకు సంక్షేమ పథకాలు

ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష

కడప కార్పొరేషన్, నవంబర్ 5ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గడప గడపకు సంక్షేమ పథకాల వెల్లువని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. శనివారం నగరంలోని 30 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ రోడ్ సచివాలయం-1 పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్, ఆడ్లా ఘరా, ఎన్టీ ఆర్ సర్కిల్, రాజా రెడ్డి వీధిలలోని పలు ప్రాంతాలలో పర్యటన. 57 వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా కు బాణసంచతో,పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా నగరంలోని ఎన్టీఆర్ సర్కిల్ నుండి "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. నగర 30 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మహమ్మద్ షఫీ, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి, ఈ ఈ వేణుగోపాల్, సోషల్ వెల్ఫేర్ బోర్డ్ రాష్ట్ర చైర్మన్ పులి సునీల్ కుమార్, వైకాపా నాయకులు ఉమెయిర్,సుబాన్ బాషా, డాక్టర్ సోహైల్ అహమ్మద్, నారపురెడ్డి సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

వృద్ధుల సేవలో తెలుగు గంగ అధికారులు

వృద్ధులకు చలికోట్లు అందజేస్తున్న తెలుగు గంగ ప్రాజెక్టు ఈసి మల్లిఖార్జునరావు.

బద్వేలు అర్బన్, నవంబరు 05 ప్రభాతవార్త :

పట్టణంలోని తెలుగు గంగ కాలనీలో ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలో ఉన్న అనాథ వృద్ధులకు, వికలాంగులకు తెలుగు గంగ ప్రాజెక్టు జూనియర్ అసిస్టెంట్ సింగమల సరోజ, సీనియర్ అసిస్టెంట్ మేకల పోలయ్య, అటెండర్ సానా రాజేశ్వరి, మూరంరెడ్డి రమణమ్మ సహకారంతో వృద్ధులకు వస్త్ర దానం, అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సూపరింటెండెంట్ జి.శంకర్, ఈసి మల్లిఖార్జున రావు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు గంగ ప్రాజెక్టు పాత క్వార్టర్స్‌లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉన్నటువంటి ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు చలి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలికోట్లు, రుచికరమైన అన్నదానం ఏర్పాటు చేయడం సంతోషకరం అన్నారు. అనాథ వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ ముందుకొచ్చి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ఆసరా కోల్పోయిన అనాథ వృద్ధులను అక్కున చేర్చుకొని వారి బాగోగులు చూసుకుంటున్న సంఘ సేవకులు, ఆశ్రమ నిర్వాహకులు పిడతల రవి కుమార్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జేటీఓ జి.సింగరయ్య, జూనియర్ అసిస్టెంట్లు శ్రీనివాసులు, పద్మావతమ్మ, కొండయ్య, రాజశేఖర్, వి.జయరామిరెడ్డి, గిరి బాబు, రమణ మరియు ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గౌరమ్మ నిమజ్జనం

గౌరమ్మను నిమజ్జన కార్యక్రమానికి తీసుకెళ్తున్న కొలపర్తి భారతితో పాటు పలువురు మహిళలు.

బద్వేలు అర్బన్, నవంబరు 05 ప్రభాతవార్త :

కార్తీక మాసం పురస్కరించుకొని చిలుక ద్వాదశి సందర్భంగా పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్డు బసవ వీధిలో వెలసిన శ్రీ బాల ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం స్వామివారికి పలు రకాల విశేష పూజలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు శ్రీకాకుళం వరలక్ష్మీ, కొలపర్తి భారతితో పాటు పలువురు మహిళల ఆధ్వర్యంలో గౌరమ్మను ఏర్పాటు చేసుకొని గౌరమ్మకు వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ఇక సెలవమ్మా గౌరమ్మ అంటూ గౌరమ్మను పలువురు మహిళలతో కలిసి నిమజ్జన కార్యక్రమానికి తీసుకెళ్ళారు. అనంతరం ఆర్యవైశ్య మహిళలు కొలపర్తి భారతి, శ్రీకాకుళం వరలక్ష్మీ లు మాట్లాడుతూ కార్తీక మాసంలో చిలుక ద్వాదశి చాలా విశిష్టమైందని, ఈ మాసంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించినా, గౌంమ్మను ఆరాధించినా అనేక శుభ పరిణామాలు సిద్ధిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వల్లంకొండు శారద, కొలపర్తి ఆశ్రిత, పత్తి పుష్పలత, మిట్టా సువర్ణ, నందలూరు లక్ష్మీదేవి, గ్రంధే నాగరాణి, ప్రభావతి, కొంజేటి జ్యోతి, రమణమ్మ, సత్యనారాయణమ్మ, ప్రవళ్ళికతో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు పాల్గొన్నారు.

గండి శ్రీ వీరాంజనేయస్వామి వారి దేవస్థానానికి రూ.50,116 విరాళం

చక్రాయపేట, నవంబర్ 5ప్రభాతవార్త:

రాయలసీమ జిల్లాలలోనే ప్రముఖ పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి శాశ్వత అన్నదాన పథకానికి చక్రాయపేట మండలం మారేళ్లమడకకు చెందిన భక్తుడు, శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయ పాలకమండలి సభ్యుడు లోమడ రామాంజనేయులురెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రూ.50,116లు విరాళం దేవస్థాన కార్యాలయంలో ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి, ఆలయ పాలక మండలి ఛైర్మెన్ పినుపోలు రాఘవేంద్రప్రసాద్‌లకు అందజేశారు. అలాగే దేవస్థానంలో శాశ్వత నిత్యాన్నదానికి భక్తులు సహకరించవలసిందిగా ఆలయ అసిస్టెంట్ కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు రాజాస్వామి, ద్వామా జిల్లా విజిలెన్స్ అధికారి లోమడ యోగాంజనేయులురెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

భారత తపాలా శాఖ అవేర్నెస్ వీక్ వారోత్సవాలు

చక్రాయపేట, నవంబర్ 5ప్రభాతవార్త:

భారత తపాలా శాఖ విజిలెన్స్ అవేర్నెస్ వీక్‌లో భాగంగా శనివారం కడప సౌత్ సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రెడ్డిబాష ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రజల ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ అక్టోబర్ 31 నుండి నవంబర్ 6వ తేదీ వరకు సరికొత్తగా ప్రివేన్ టివ్ విజిలెన్స్ నెంబర్ 9493366290ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టారని తెలిపారు. ప్రజలు తన ఖాతాలలో నగదు జమ చేయడం కానీ, విత్‌డ్రా చేయడం కానీ చేస్తే వారికి ఖచ్చితగా పోస్టల్ శాఖ నుండి మెజేస్ రూపంలో వస్తుందన్నారు. అలా మెసేజ్ అందని పరిస్థితిలో పైన తెలిపిన నెంబర్‌కు ప్రత్యేకంగా ఫోన్ చేసి వారి యొక్క అకౌంట్ వివరాలు, ఫోన్ నెంబర్ తదితర వివరాలను స్థానిక బిపిఎం, ఎస్పీఎంలకు తెలియకుండా తెలుసుకోవచ్చని తెలిపారు. ఇలా చేసుకోవడం వల్ల వారి ఖాతాలలోని డబ్బులు వారే భద్రంగా ఉంచుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని వారి నగదుకు వారే భద్రత కల్పించుకునేటట్లుగా చూసుకోవాలని వారు ప్రజలను కోరారు.

జెఎన్‌టియు అనంతపురం చెస్ జట్టు ఎంపిక

రాజంపేట అర్బన్, నవంబరు 5 ప్రభాతవార్త

స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో జెఎన్‌టియు అనంతపురం యూనివర్శిటి పరిధిలో నిర్వహించిన చదరంగం పోటీల్లో ప్రతిభ చూపిన క్రీడాకారులను యూనివర్శిటీ స్పోర్ట్స్ సెక్రటరి జోజిరెడ్డి ప్రకటించారు.

బాలికల జట్టుః- టి.సాయిసుకృతి, పి.ప్రవళ్లిక, వి.జోష్న, ఎ.పూజిత, ఆర్.హర్షిత, కె.స్నేహిత.

బాలుర జట్టుః- బి.భరత్, ఎం.సుభాష్, వి.పరుశురామ గాయత్రి, వి.తరుణ్‌కుమార్, జి.ప్రీతం కౌడిన్య, వై.గిరీష్‌లు ఎంపికయ్యారు.

స్టాండ్‌బై క్రీడాకారులుగా బాలికల జట్టుకుః- కె.షర్మిల, డి.శ్రీవేణి, పి.స్వాతి, రాఘుభవ్య.

బాలుర జట్టుకు ః పి.విఘ్నేశ్వర్, సి.కౌశిక్, ఎం.నవీన్, కె.బాలసాయిలు ఎంపికయ్యారు. సౌత్‌జోన్‌కు ఎంపికయ్యే బాలికల జట్టు బెంగుళూరు రేవా యూనివర్శిటిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. బాలుర జట్టు చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్శిటీలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, వైస్ ఛైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ నాగమణి, అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ ఆర్.శాంతకుమారిలు పాల్గొన్నారు.

ప్రజల నడ్డి విరుస్తున్న జగన్ ప్రభుత్వం

ఆర్. రమేష్‌కుమార్ రెడ్డి

రాయచోటి, నవంబర్ 5ప్రభాతవార్త:

బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే రమేష్‌కుమార్ రెడ్డి ప్రజల్లోకి దూసుకుపోతున్నారు. శనివారం రాయచోటి పట్టణం 11వ వార్డులో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు, అవినీతి అక్రమాలు ధరల పెంపుదల గురించి వివరించడం జరిగింది. ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వంలో దారిద్రరేఖకు దిగువనున్న కుటుంబాలు జీవనం చాలా ఇబ్బందిగా ఉందన్నారు. ప్రతి ఇంటిలో ఉన్న వాందరినీ పలకరించడం, వారి సమస్యలను రమేష్‌కుమార్‌రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

ఆరు కుటుంబాలు టిడిపిలో చేరిక :

బాదుడే బాదుడు కార్యక్రమంలో వచ్చిన ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి సమక్షంలో శనివారం 11వ వార్డులో షేక్ అహ్మద్ అలీ ఆధ్వర్యంలో ఆరు కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు శేషం శూన్యమని భావించి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు భారీగా పాల్గొన్నారు.

పేద ప్రజల ముంగిట్లోకి స్పెషలిస్టు వైద్యసేవలు

నందలూరు, నవంబరు 5 ప్రభాతవార్త

నందలూరు సచివాలయం-1 నందు ఫ్యామిలి ఫిజియన్ కార్యక్రమంలో భాగంగా జనరల్ ఫిజిషియన్ డాక్టర్‌చే ధీర్ఘకాలిక వ్యాధులకు, బిపి, షుగర్, కొలెస్ట్రాల్, క్యాన్సర్ రోగులకు వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో భాగంగా జనరల్ పేషెంట్‌లు 50 మంది, బిపి పేషెంట్లు 30, మధుమేహం 25 మందికి చికిత్స అందించి పరీక్షలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ సృజన తెలిపారు. అనంతరం క్షయవ్యాధిగ్రస్థులకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలో 15 మంది పేద క్షయవ్యాధిగ్రస్థులకు పౌష్టికాహారం అందించడానికి దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, టిబి సూపర్‌వైజర్ జయప్రకాష్, శివరాం, మండల వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్టాండును అభివృద్ధిలోకి తెస్తాం

డిపో మేనేజర్ రమణయ్య

రైల్వేకోడూరు ఆర్‌టిసి బస్టాండును పరిశీలిస్తున్న రాజంపేట డిపో మేనేజర్ రమణయ్య

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని ఆర్‌టిసి బస్టాండు గత కొన్నినెలలుగా అపరిశుభ్రతకు నిలయంగా ఉన్న విషయాన్ని ప్రభాతవార్త ఏనాడో వెలుగులోకి తెచ్చింది. అయితే సమాచారం వెలుగులోకి రావడంతో రాజంపేట ఆర్‌టిసి డిపో మేనేజర్ రమణయ్య శనివారం స్థానిక బస్టాండును పరిశీలించి పిచ్చిమొక్కలను, అపరిశుభ్రంగా ఉన్న మరుగుదొడ్లను, విద్యుత్తు కాంతులను ఏర్పాటు చేసి ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సకల సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా అ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వేకోడూరు బస్టాండును అభివృద్ధిలోకి తెస్తామని, టెండరు పిలిచి ఒప్పంద కార్మికులను ఏర్పాటు చేసి నిరంతరం ఆర్‌టిసి బస్టాండును అభివృద్ధి పథంలోకి నడిపిస్తామని ఆయన అన్నారు. కాగా క్యాంటిన్ నిర్వహిస్తున్న నిర్వాహకులు చిన్నారులకు ఇచ్చే తినుబండారాలు, టి కప్‌లు తదితర వాటికి తప్పక చెత్తకుండీలను వాడాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైల్వేకోడూరు పట్టణానికి చెందిన ప్రజలతో పాటు ప్రయాణికులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిసి అధికారులు ప్రమీల, పొత్తపి రమణయ్య, హెడ్‌కానిస్టేబుల్ ఆర్.శంకరయ్యతో పాటు కోడూరు కంట్రోలర్ తదితరులు పాల్గొన్నారు.

2023 నేషనల్ క్యాడెట్ కోర్సుకుగాను ప్రవేశాలు

పీలేరు, నవంబరు 5 ప్రభాతవార్త

2022-23 విద్యాసంవత్సరానికి నేషనల్ క్యాడెట్‌కోర్సు ప్రవేశానికి పెద్ద ఎత్తున యువత హాజరైయ్యారు. తిరుపతి నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు హవల్దార్ భాస్కర్, తాపా విద్యార్థులకు శారీరక దారుణ్య పరీక్షలను నిర్వహించి అనంతరం రాతపరీక్షను పెట్టారు. ఈపరీక్ష ద్వారా 19 మంది విద్యార్థులు ఎన్‌సీసీలో ప్రవేశం కల్పించినట్లు చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డైరెక్టర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థి దశలో ఎన్‌సీసీలో చేరడం వల్ల బహుల ప్రయోజనాలు చేకూరడమే కాకుండా పరోక్షంగా దేశానికి సేవ చేసినట్లేనని అన్నారు. ఎన్‌సీసీలో చేరినవారికి భారత సైన్యంలో నియామకల్లో ప్రాధాన్యత ఉంటుందని ఈ అవకాశాన్ని ఎంపికైన విద్యార్థుల ఉపయోగించుకోవాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉం టుందన్నారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు సంధ్య, చంద్రబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

మెషిన్ లెర్నింగ్ విత్ పైతాన్‌పై శిక్షణ

పులివెందుల రూరల్, నవంబరు 05, ప్రభాతవార్త :

పులివెందులలోని జేఎన్ టీయూ ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఆర్ డిపార్ట్ మెంట్ విద్యా ర్థులు రాయలసీమ యూని వర్శిటీ కర్నూలు విద్యార్థులకు మెషిన్ లెర్నింగ్ విత్ పైతాన్ అనే అంశంపై అవగాహన శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మురళి, భవ్య, నిరంజన్‌బాబు, విద్యార్థులు నరసింహారెడ్డి, సంజయ్, రోహిత్, కల్యాణి, లిఖిత తదితరులు పాల్గొన్నారు. వీరిని ప్రిన్సిపల్ జిఎస్ఎస్ రాజు, వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డిలు అభినందించారు.

ప్రజలకు త్రాగునీటి సమస్య తీర్చుటకు కృషి

వీరబల్లి, నవంబర్ 5ప్రభాతవార్త:

మండలంలో గుర్రప్ప గారిపల్లె పంచాయితీ ప్రజలు త్రాగునీటి సమస్య తీర్చుటకు కృషి చేస్తున్నట్లు గుర్రప్పగారి పల్లె పంచాయితీ సర్పంచ్ విజయలక్ష్మీ పేర్కొన్నారు. ఆమె శనివారం సిటికె హరి జనవాడ, సిటికె తొగటపల్లె గ్రామాల ప్రజలకు త్రాగునీటి సమస్య తీర్చుటకు స్కీమ్ బోర్ల వేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనీసం ప్రజలుకు మౌళిక సదుపాయాలు కల్పించుటకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ఇంటీవల మంజూరు చేసిన అరకొర నిధులు తిరిగి కరెంట్ బిల్లుని, ఇతర బిల్లులు కట్టాలని కట్టించుకోవడం జరుగుతున్నదని, నిధులులేక పోవడం వలన గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టలేక పోతున్నామన్నారు. కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో సొంద నిధులుతో చేపట్టుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా త్రాగునీటి సమస్యపై దృష్టి సారించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరసింహులు, వైసిపి నాయకులు ఈశ్వరయ్య, సుబ్బరామరాజు, శ్రీరాములరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసరా, చేయూత సంఘాలకు నాటుకోళ్ళు పంపిణీ

రాజుపాళెం, నవంబరు05, ప్రభాతవార్త.

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో శనివారం ఆసరా, చేయూత సంఘాలకు ఏపియం జయరాజు నాటుకోళ్ళను పంపిణీ చేశారు.పౌష్టికాహారం,పోషకాహారం విలువలను పెంచుటకు మరియు పెరటి నాటుకోళ్ళ పెంపకం లాభసాటని గ్రామాలలోని మహిళలకు పంపిణీ చేసినట్లు తెలిపారు.ఒక్కో యూనిట్‌కు నాలుగు నెలల వయస్సుగల 12 కోళ్ళు వాటి ధర రూ.4800ల ప్రకారం 40మందికి 40యూనిట్లు ప ంపిణీ చేశారు.ఈకార్య క్రమంలో మండల సమాఖ్యా అధ్యక్షురాలు నాగమ్మ,సిసిలు,విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

కోళ్ళ పెంపకంతో ఆర్థికంగా అభివృద్ధి

డిఆర్‌డిఏ డిపియం మాలకొండయ్య

ఒంటిమిట్ట, నవంబర్5, ప్రభాతవార్త:

కోళ్ళ పెంపకంతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాదించవచ్చునని డిఆర్‌డిఏ డిపియ ం మాల కొండయ్య తెలిపారు.శనివారం స్థానిక శ్రీ శక్తి భవ నంలో డ్వాక్రా మహిళలకు పెరటి కోళ్ళ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా ఆయన మట్లాడుతూడ్వాక్రా మహిళలలకు కోళ్ళను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం 12 కోళ్ళను, 30కేజీ దానా, మెడికిల్ కిట్లు కలిపి 4800 రూపాయలకు ఇస్తున్నట్లు తెలిపారు. 12 కోళ్ళలలోమూడు పుంజులు, 9 పెట్టలు వుంటాయన్నారు. కోళ్ళ పెంపకం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధితో పాటు ఆవి పెట్టే గుడ్లులు తినడంవల్ల గర్భవతులకు, చిన్నారులు ఆనారోగ్యం బారిన పడకుంగా ఆరోగ్యంగా వుంటారన్నారు. మండల వ్యాప్తంగా 70 యూనిట్లు మంజురు ఆయినట్లు తెలిపారు. ఈ పెట్టలు 120 రోజులుగుడ్లు పెడుతాయాన్నరు. వాటిని పోదగపెట్టి పిల్లలు పెద్దవి ఆయ్యకవాటిని ఆమ్ము కోవచ్చాన్నారు. దీంతో